## సిల్వర్‌లో పెంకుటిల్లు దగ్ధం

**అల్లాదుర్గం, మార్చి11 (ప్రభాతవార్త):** అల్లాదుర్గం మండలం సిల్వర్ గ్రామ పంచాయితీ భవనం ముందు మొల్ల బేగం అనే మహిళకు చెందిన పెంకుటిల్లు గత కొన్నేండ్లుగా నిరుపయోగంగా ఉంది. ఈ ఇల్లు కొన్ని కట్టెలు, చెత్తతో నిండి ఉండటంతో శనివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. స్థానికులు వెంటనే పెద్దశంకరంపేట అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సుమారు గంట సేపు కష్టపడి మంటలను అదుపులోకి తెచ్చారు. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది స్పందించడంతో చుట్టుప్రక్కల ఇళ్లకు పెనుప్ర మాదం తప్పింది. ప్రభుత్వ పరంగా నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధితురాలు మొల్ల బేగం సంబంధిత అధికారులను కోరారు.


మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

## నాచగిరి లక్ష్మీనృసింహ్మస్వామి నవాహ్నిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

**వర్గల్, మార్చి 11 (ప్రభాతవార్త):** తెలంగాణ జిల్లాలలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రెండవ యాదాద్రిగా వెలుగొందుతున్న నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి క్షేత్ర నవాహ్నిక బ్రహ్మోత్సవాలు శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ క్షేత్రం పీఠాధిపతి శ్రీ మధుసూదనానంద సరస్వతి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. అనంతరం ఆయన భక్తులనుద్దేశించి అనుగ్రహభాషణం చేశారు. ప్రతి ఒక్కరిపై భగవంతుని కృప ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిలు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కట్ట సుధాకర్‌రెడ్డి నేతృత్వంలో వేదపండితులు అతిథులను శాలువాలతో సన్మానించి స్వామివారి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాచారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి జాలిగామ వెంకటేష్‌గౌడ్, నేతలు దుర్గాప్రసాద్, రాములుగౌడ్, ఆలయ సిబ్బంది సుధాకర్‌గౌడ్, నరేందర్, ఆలయ వేదపండితులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.


హత్య చేసిన ఇరువురు నిందితుల దృశ్యం

## హత్య చేసిన నిందితుల రిమాండ్

**సదాశివపేట, మార్చి 11, ప్రభాతవార్త:** వ్యక్తిపై దాడి చేయడాన్ని ప్రశ్నించిన వ్యక్తిని దారుణంగా హతమార్చిన ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించిన సంఘటన పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. సదాశివపేట పోలీసు ఠాణా ఎస్‌హెచ్‌ఓ కె నవీన్‌కుమార్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 7వ తారీఖున రాత్రి 10 గంటల ప్రాంతంలో పట్టణంలో నివాసం ఉంటున్న జంగిలి భాగ్యరాజ్‌కు చెందిన బాత్ రూం విషయంలో అత్తపురం ప్రేమ్‌కుమార్, అత్తపురం కిషోర్‌కు మార్‌లు భాగ్యరాజ్ ఇంటి వెనుకాల బాత్ రూం స్థలం విషయంతో గొడవలు చోటుచేసుకోగా భాగ్యరాజ్‌పై ఇరువురు కలిసి సిమెంటు రాయితో దాడి చేశారన్నారు. అటుగా వెళుతున్న జంగిలి సుధాకర్ (37) భాగ్యరాజ్‌పై దాడి చేయడాన్ని నిలదీయగా సుధాకర్‌కు సైతం చంపేస్తే పీడా పోతుందని ఇరువురు కలిసి సుధాకర్‌పై దాడి చేసి హతమార్చి అక్కడి నుంచి పరారయ్యారన్నారు. మృతుడు సుధాకర్ భార్య జంగలి రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులు అత్తపురం ప్రేమ్‌కుమార్, అత్తపురం కిషోర్‌లను అదుపులకి తీసుకుని విచారణ నిర్వహించి రిమాండ్‌కు తరలించినట్లు నవీన్‌కుమార్ వివరించారు.

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం


బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

**జహీరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ అనుచిత వాఖ్యలను నిరసిస్తూ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు శనివారం పట్టణంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో భాగంగా బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ బిజెపికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్బంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ ఎప్పుడు ఏం మాట్లాడతాడో అతనికే తెలియదని విచారం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సయ్యద్ మోహియోద్దిన్, మహమ్మద్ యాకూబ్, శ్రీకాంత్‌రెడ్డి, మంజుల, రవి కిరణ్, ముత్యాల చందు, బండి మోహన్, నామరవికిరణ్, నారాయణరెడ్డి, జహంగీర్, మహమ్మద్ అలీ, జాకీర్, మహమ్మద్ సిరాజన, సత్యం ముదిరాజ్, నరేష్‌రెడ్డి, షేఖ్ కరీం, టేకుమట్ల గణేష్, కల్లెం రవీందర్, డేవిడ్, లక్ష్మీకాంత్, ఉపేందర్, రాకేష్, డేవిడ్, రవి పాల్గొన్నారు.

## కర్ణాటక పోలీసులతో నేర సమీక్ష


కర్ణాటక రాష్ట్ర పోలీసులతో నేర సమీక్షలో పాల్గొన్న తెలంగాణ పోలీసుల దృశ్యం

**జహీరాబాద్, మార్చి 11, ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రం పోలీసులతో తెలంగాణ పోలీసులు నేర సమీక్షలో పాల్గొన్నారు. శనివారం కర్ణాటకలోని కల్బుర్గా జిల్లా చించోలి సబ్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన నేర సమీక్ష సమావేశంలో తెలంగాణ నుంచి జహీరాబాద్ సిఐ తోట భూపతి, సంగారెడ్డి డిసిఆర్‌బి సిఐ బి రమేష్, చిరాగ్‌పల్లి ఎస్ఐ కాశీనాథ్‌లు పాల్గొనగా కల్బుర్గా అడీషనల్ ఎస్పీ శ్రీనిధి, చించోలి డిఎస్‌పి ఉజ్జనకొప్ప, సిబ్బంది పాల్గొన్నారు. అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాపై ప్రత్యేక దృష్టి సారించాలని, రెండు రాష్ట్రాల పోలీసలు సమన్వయంతో నేరగాళ్ల ఆటలు కట్టించాలని నిర్ణయించారు. త్వరలోనే కర్ణాటక రాష్ట్రంలో శాసన సభ ఎన్నికలు ఉన్న దృష్ట్యా ఒకరికి ఒకరు చేయుత అందించుకోవాలనుకున్నారు. గుర్తింపు లేని శవాలు, అదృశ్యమైన వ్యక్తుల కేసుల విషయాల్లో రెండు రాష్ట్రాల పోలీసులు సమన్వయంతో పనులు చేసుకుందామని నిర్ణయించుకున్నట్లు సిఐ తోట భూపతి వివరించారు.

### పులి సినిమాను ఆదరించండి : నిర్మాత సుధాకర్‌బాబు

**గజ్వేల్, మార్చి 11 (ప్రభాతవార్త):** పులి సినిమాను ప్రతి ఒక్కరూ వీక్షించి ఆదరించాలని సినిమా నిర్మాత గజ్వేల్ పట్టణానికి చెందిన సుధాకర్‌బాబు పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని యాదగిరి థియేటర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పులి సినిమా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నేను పుట్టిన గడ్డ గజ్వేల్ అని, గజ్వేల్ నుండే సుమారు 18 సినిమాలు తీశానని, అమ్మదొంగ, జగదేకవీరుడు, తమిళంలో పాలాయణంతో పాటు మనసిచ్చాను, కుర్రాళ్ళ రాజ్యం లాంటి సినిమాలు తీసినట్లు పేర్కొన్నారు. పులి సినిమాను అత్యధిక బడ్జెట్‌తో సుమారు రూ.19 కోట్ల వ్యయంతో తమిళం నుండి తెలుగులోకి అనువదించినట్లు తెలిపారు. పులి సినిమా కేరళలోని పద్మనాభస్వామి దేవాలయంలో దొంగతనం జరిగి నగలు తీసుకెళ్ళడంతో ఆ నగలను రాజుకు అప్పజెప్పడమే ఈ సినిమా యొక్క కథ అని, ఈ సినిమాలో కొటేషన్స్, మ్యూజిక్ అద్భుతంగా ఉన్నాయని, ప్రతి ఒక్కరూ చూడదగ్గ సినిమా అని, సినిమాలో హీరో సిజ్జు విల్సన్, హీరోయిన్ కాయాదునోహర్‌లు నటించారని, గజ్వేల్ గడ్డపై ప్రేమతోనే మొదటగా యాదగిరి థియేటర్‌లో పోస్టర్ ఆవిష్కరించినట్లు తెలిపారు.

# ధరణి పేరిట రియాల్టర్ ప్రభుత్వ భూమి కబ్జా

- రూ.35 లక్షలు చేతి మార్పులతో తప్పుడు రికార్డుల సృష్టి
- అసలైన భూమి యజమాని దుబాయ్‌లో, పట్టాలో మరోవ్యక్తి పేరు
- రెండు సార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం
-ఆర్టీఐ యాక్టు కింద వివరాలు సేకరిస్తున్న బిజెపి శ్రేణులు
-బిజెపి జిల్లా నాయకులు ఖాజిపేట రాజేందర్ ఆరోపణ

**కొడిపల్లి, మార్చి 11, ప్రభాతవార్త:**
ధరణి రికార్డుల పేరుతో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని బిఆర్ఎస్ పార్టీకి చెందిన బడా నాయకుల అండదండలతో హైదరాబాద్‌కు చెందిన రియాల్టర్‌కు అప్పగించడంతో నేడు అధికారుల అండదండలతో దర్జాగా భూమిని చదును చేసి వెంచర్‌గా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్న వ్యక్తిపై జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఖాజీపేట రాజేందర్ శని వారం నాడు తెలిపారు. వివరాల ప్రకారం 765 డి జాతీయ రహదారికి అనుకుని, తునికి గెట్ సమీపంలో కొన్ని కోట్ల విలువ చేసే ప్రభుత్వమి సర్వే నం.245/7లో గల 7 ఎకురాల భూమి ఉంటుందని ఆయన తెలిపారు. ఇట్టి భూమిని ధరణిలో రికార్డులు మార్చి, రియాల్టర్ నుండి రూ. 35 లక్షలను అధికార పార్టీ నాయకులు లంచాల రూపంలో తీసుకోని అతనికి అప్పగించినట్లు విస్వనీయ సమాచారం తమ దగ్గర ఉందని ఆయన ఆరోపణ చేశారు. ఇదే విషయంపై గతంలో సర్వే నం 245లో ఉన్న గిరిజన రైతులతో బిజెపి ధర్నా చేసినప్పటికి అధికారుల నుండి ఏలాంటి స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పైగా ఇదే విషయమై స్థానిక తహశీల్దార్‌ను కలిసి రెండుసార్లు పిరా ్యదు


ప్రభుత్వ భూమిని కబ్జా చేసి వెంచర్‌గా మార్చిన దృశ్యం

చేసినప్పటికి ధరణిలో రికార్డుల ప్రకారం రైతు పేర రిజిస్టర్ చేయబడినందున మేము ఏమిచేయలేమని చేతులు ఎత్తినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా హరిచంద్ తండా సర్పంచ్ లేటర్‌ప్యాడ్‌పై ఎలాంటి ఆక్షేపణలు చేయ బోమని వ్రాతపూర్వకంగా వ్రాయించి ఇచ్చి, మారి రియాల్టర్‌కు విక్రయం చేసినట్లు ఆయన ఆరోపించారు. కౌడిపల్లి తహశీల్దార్ ఇచ్చిన అసంపూర్ణ వివరణతో విసుగు చెంది, బిజెపి ఆధ్వర్యంలో ఆర్టీఐ యాక్టు కింద సర్వే నం. 245లో గల ప్రభుత్వ భూమి వివరాలకై దరఖాస్తు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం 7 ఎకురాల ప్రభుత్వ భూమిపై నీలి నీడలు తొలగకపోకముందే హైదరాబాద్‌కు చెందిన రాజలింగం గౌడు దర్జాగా భూమిని కబ్జా చేయడమే కాకుండా ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పట్టపగలే భోరుబావి తవ్వించడంతోపాటు అట్టి భూమిని చదునుగా చేసి వెంచర్‌గా తయారు చేస్తున్నట్లు బిజెపి శ్రేణులు ఆరోపించారు. అంతే వాస్తవానికి 245 సర్వేలో కొంత భూవిస్తీర్ణం పట్టాగా ఉన్న అసలైన యాజమాని దుబా ్బయిలో ఉండగా, ఇక్కడ అధికారులు, బిఆర్ఎస్ నాయకులు పట్టాపాసుపుస్తకాని మాత్రం వేరే వ్యక్తిపేర తయారు చేసి, భవిష్యత్తులో ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూంలకు ఉపయోగపడే లావాణి భూమిని కబ్జా చేసినట్లు ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తునికి గెట్ సమీపంలో గల ప్రభుత్వ భూమిపై సమగ్ర దర్యాప్తు చేసి, భవిష్యత్తులో ప్రభుత్వ పరంగా నిర్మించే పలు సంక్షేమ భవనాలకు ఉపయో గపడెలా చూడ గలరని ఆయన కొరారు. ఏది ఏమైన ధరణి పేరుతో అధికారులు మాములు తీసుకోని, కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని రియాల్టర్‌కు చేతులో పెట్టితే, నేడు అతను ఎవరికి భయపడకుండా దర్జాగా జాతీయ రోడ్డుకు అనుకొని ఉన్న పెద్దవృక్షాలను వాల్టా చట్టంకు తూట్లు పోడ్చి పెద్ద యంత్రాల సహాయంతో నరికి వేసి, చదునుగా చేయడంతోపాటు త్వరలోనే వెంచరగా మార్చి, ప్లాట్లు చేసి అమ్మి కోట్లలో సోమ్ము చేసుకోవాలని దురాశతో ఉన్న రియాల్టర్‌తో ఉద్యమం చేయడానికి బిజెపి సిద్దంగా ఉందని ఆయన తెలిపారు. ఇదే రగడపై గతంలో పలు దిన పత్రికలో పలు కథనాలు వచ్చిన విషయాని ఆయన గుర్తు చేశారు. ఈ విషయమై స్థానిక తహశీల్దార్‌ను సెల్‌ఫోన్ ద్వారా వివరణ కోరడానికి ప్రయత్నం చేయడా ఫోన్ సిగ్నల్ ఏరియాలో లేనందున ఫోన్ సిచ్‌ఆఫ్ అని వచ్చింది. ఈ కార్యక్రమంలో ఈయన తోపాటు బిజెపి మండల అధ్యక్షులు రాకేష్, కుమార , సతీస్ తదితరలు ఉన్నారు.


మాట్లాడుతున్న బిజెపి శ్రేణులు


వాలీబాల్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారుల దృశ్యం

## మండల స్థాయి క్రీడలు ప్రారంభం

### -జిల్లా క్రీడల అధికారి నాగరాజు

**పాపన్నపేట, మార్చి 11, ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేఅని, క్రీడాలను క్రీడాస్ఫూర్తితో ఆడాల్సిన అవసరం ఉంటుందని జిల్లా క్రీడల శాఖ అధికారి నాగరాజు అన్నారు. మండల పరిధిలోని కొడుపాకలో కొడుపాక స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలు (కబడ్డీ, వాలీబాల్)లను శనివారం నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్ నారాయణ్ మాట్లాడుతూ క్రీడలతో క్రీడాకరుల్లో దేహదారుద్యం పెరుగుతుందని, సోదర, స్నేహ భావాలు మెరుగుపడతాయన్నారు. ఏడుపాయల దేవస్థానం చైర్మన్ బాలాగౌడ్ మాట్లాడుతూ క్రీడాలతో మానసిక ఉల్లాసం మెరుగుపడుతుందన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుమ్మరి జగన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్పోర్ట్స్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. క్రీడా నిర్వాహకులు మాట్లాడుతూ కబడ్డీ, వాలీబాల్, డాన్స్ పోటీల్లో తలపడేందుకు 90 జట్లు పోటీపడుతున్నాయన్నారు. క్రీడాకారులకు వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాధికారి మోహన్‌రాజు, కొడుపాక సర్పంచ్ సంగప్ప, కాశీనాథ్‌రావు, భూమయ్య, దుర్గేష్, బాలరాజు, దుర్గయ్య, జాఫర్, అప్సర్, నర్సింలు, ఐజల్ అధికారి ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్, సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు రవి, కుమార్, రమేష్, శ్రీకాంత్, శ్రీనివాస్, సాయి, ప్రభాకర్, నరేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్‌తోనే దేవాలయాలు అభివృద్ధి

## శాసన మండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్


మర్కుక్‌లో పెద్దమ్మతల్లిని దర్శించుకొని మాట్లాడుతున్న బండ ప్రకాష్

**మర్కుక్, మార్చి 11 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాతనే తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలు తెల్లబడ్డాయని, సిఎం కెసిఆర్ మేధాశక్తితో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్‌లతో పల్లెలు పచ్చగా కనబడుతున్నాయని శాసన మండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్‌ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మ పెద్దరాజుల కళ్యాణంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నేతలు ఆయనకు అమ్మవారి ప్రసాదాలు అందజేసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ ప్రాంత దేవాలయాలు అభివృద్ధి చెందుతూ ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటున్నాయని అన్నారు. గ్రామాల్లో పెద్దమ్మతల్లి ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వంకు మనం రూ.2 లక్షలు చెల్లిస్తే తిరిగి రూ.10 లక్షలు, రూ.4 లక్షలు ఇస్తే రూ.20 లక్షలు ఇస్తుందని ముదిరాజ్‌లకు ఘన చరిత్ర ఎంతో ఉందని, హైద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి దేవాలయం నిర్మించింది సురేఖ అప్పన్నముదిరాజ్, లాల్‌దర్వాజ దేవాలయాన్ని మొదలుపెట్టింది బాబన్నముదిరాజ్, 1860లో నిర్మించిన పురాతన దేవాలయాల నిర్మాణంలో ముదిరాజ్‌లది కీలకపాత్ర ఉంటుందని, హైద్రాబాద్‌లో ముదిరాజ్‌లకు ఎంతగానో అవినాభావ సంబంధం ఉందని గుర్తుచేశారు. రాష్ట్రంలో ముదిరాజ్‌లు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం మత్స్య సొసైటీలు చేస్తుందని, అందులో భాగంగానే సిద్దిపేట జిల్లాకు వంద మత్స్య సొసైటీలు చేస్తే గజ్వేల్‌కు 60 చేస్తుందని దీనిని ముదిరాజ్‌లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో ఆంధ్ర ప్రాంతంలో పర్యటించినప్పుడు కృష్ణ జిల్లా, ఒంగోలు, గుడివాడ ప్రాంతాల్లో ఉన్న కాలువలను చూసి తెలంగాణలో 50 ఏళ్ళు పడుతుందేమో అనుకున్న కానీ మన ముఖ్యమంత్రి కెసిఆర్ తలపెట్టిన దీక్షతో అసాధ్యమనుకున్న పనిని మూడేళ్ళలో సుసాధ్యంచేసి కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిచేసి మొనగాడు అనిపించుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, నాచారం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, వర్గల్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగరాజు, బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్, స్థానిక సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రాంరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, వంటిమామిడి డైరెక్టర్ ప్రవీణ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజు, మల్లేశం, స్వామి, నాగరాజు, డాక్టర్ సత్యనారాయణ, తలారి బిక్షపతి, నిమ్మకాయల గణేష్, నాచారం డైరెక్టర్ రాజు, రవి, ఆంజనేయులు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

### కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

**కొండపాక, మార్చి 11, ప్రభాతవార్త** పెద్దమ్మతల్లి దీవెనలతో సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. శనివారం కుకునూరుపల్లి మండలంలోని లకుడారం మధిర కోలోనివంపు- కాకులగడ్డలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో పెద్దమ్మతల్లిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం ఆయన ప్రతి ఒక్కరిని పలకరించి పెద్దమ్మతల్లి దీవెనలు తీసుకున్నారు. ముదిరాజ్ కుల పెద్దలు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి సంక్షేమ శాఖ సహాయంతో బిసి కులస్థులందరు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నడని వివరించారు. ముదిరాజ్‌లు రాజకీయల్లో ముందుండలని కోరారు. ముదిరాజ్‌లంత సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలని పిలుపు నిచ్చారు. ఆయన వెంట రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, నాచారం నర్సింహ్మాస్వామి దేవాలయం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, డాక్టర్ నర్సింలు, దేవి నర్సింలు, తోడేటి కిష్టయ్య, కనకయ్య, లస్కరి శ్రీను, కనకయ్య, కంకనాల చంద్రమౌళి, మంగయ్యగారి వెంకట్, చిక్కుడు సుధాకర్, రాము, శ్రీకాంత్, కంకనాల స్వామి, నరేష్, చిక్కుడు కనకయ్య, పి.సాయి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కంకనాల మల్లేశం, బిక్షపతి, ఈగ స్వామి, కొడిత్యాల సంతోష్, బాలక్రిష్ణ, మల్లేశం, కర్ణాకర్, కందూరి ఐలయ్య, ముదిరాజ్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాలు, అగ్నిగుండాలు

### రెండోరోజు కొనసాగిన నల్ల పోచమ్మ జాతర

### అమ్మవారిని దర్శించుకున్న వాల్దాస్ మల్లేశ్‌గౌడ్, గోపి


అగ్నిగుండాలను దాటుతూ వెళ్లి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు, శివసత్తుల దృశ్యం

**కొడిపల్లి, మార్చి 11, ప్రభాతవార్త:**
తునికి గ్రామ అటవీ శివారు ప్రాంతంలో వెలసిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. శని వారం ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజున బోనాలు, అగ్ని గుండాలు తొక్కుడు కార్యక్రమం అత్యాంత్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. బిజెపి నర్సాపూర్ ఇంచార్జి వాల్దాస్ మల్లేశ్ గౌడు, సింగాయిపల్లి గోపిలు తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 12 గంటకు గ్రామంలోని మహిళలందరు ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి సమర్పించడానికై బోనాలు తయారు చేసి, దప్పు చప్పుల నడుమ ఊరేగిం పుగా వెళ్లి సమూహికంగా బోనాలను ర్యాలీగా తీసుకువచ్చి ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం నైవేద్యం సమర్పించినారు. ఆలయ చైర్మెన్ తాళ్ల గోపాల్ రెడ్డి, ఈఓ మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారి శివప్ప అమ్మవారి ఎదుట ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అగ్ని గుండంలో వేద మంత్రాలతో విశేష పూజలు చేసిన పిదప భక్తులు, శివసత్తులు పూనకాలతో, మరి కొంత మంది భక్తులు బోనాలతో అగ్నిగుండాలను తొక్కుకుంటు వెళ్లి అమ్మవారిని దర్శించుకోని, బోన నైవేద్యం సమర్పించారు. వేసవి దృష్ట్య భక్తులకు ఎండ వేడిమి నుండి రక్షించుకోవడానికి ఈఓ మోహన్ రెడ్డి ఆలయ పరిసరా ప్రాంతం అంతా చల్లటి పందిళ్ల వేయించారు. సర్పంచ్ తలారి సాయిలు, ఉప సర్పంచ్ మాణిక్య రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మెన్లు చల్లా మల్లేశం, బండ సాయాగౌడు, ఆలయ కమిటి సభ్యులు పాలక వర్గ సభ్యులు కోలా శ్రీని వాస్, దొంతుల దుర్గయ్య, ఎర్ర లింగమయ్య, కె.ధన లక్ష్మి, వెంకటస్వామి, తలారి గోపాల్, రాజబోయిన శివరాజు, ఉప్పరి రవి సాగర్, సంతోష్ కుమార్, మంగలి స్వామి, ఆంజాగౌడు, శంకర్, తాళ్ల నారాయణ రెడ్డి ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి, అచ్చన్నపల్లి శ్రీనివాస్ గౌడు, మల్లికార్జున్‌రెడ్డి, ఆలయ పూజార్లు, పోలీసులు, గ్రామ పెద్దలు శేఖర్, వాలంటీర్లు, భక్తులు తదితరులు ఉన్నారు.

### బండి సంజయ్‌పై పోలీసులకు ఫిర్యాదు

**పుల్కల్, మార్చి 11, ప్రభాతవార్త:** ఒ మహిల అని చూడకుండా ఎమ్మెల్సీ కవితపై అనుచిత వాఖ్యలు చేసిన భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని ఎంపిపి అధ్యక్షులు చైతన్య విజయ భాస్కర్‌రెడ్డి శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పార్టీ నాయకులు, ప్రజాప్ర తినిధులతో పోలీసు ఠాణాకు చేరుకుని బండి సంజయ్‌పై ఠాణాలో ఫిర్యాదు అందచేశారు.


బండిసంజయ్‌పై ఫిర్యాదు చేస్తున్న ఎంపిపి అధ్యక్షులు

### ఎత్తిపోతల ప్రాజెక్టుల

# భూసేకరణ వేగవంతం చేయాలి

## కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు

**సంగారెడ్డి బ్యూరో మార్చి 11,ప్రభాతవార్త:**
సంగమేశ్వర్, బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్ట్‌లకు సంబందించి భూ సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ సంబందిత రెవెన్యూ డివిజినల్ అధికారులకు ఆదేశించారు.శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లకు సంబందించిన భే సేకరణ పనుల పెగతిపూ నీటి పారుదలశాఖ అధికారులు,సంబందిత రెవెన్యూ డివిజినల్ అధికారులు,మండల తహసిల్దార్‌లతో సమావేశం నిర్వహించారు. ఈనెల 20లోగా హోతి(కె),రామ్‌తీర్థ్ చిన్న చెల్మెడలలో భూసేకరణ పూర్తి చేసి నీటి పారుదలశాఖకు స్వాధీనం చేయాలని ఆర్డీఓలకు సూచించారు. సమావేశంలో ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి,నీటిపారుదలశాఖ,ఆర్డీఓలు,ల్యాండ్ సర్వే అధికారులు పాల్గొన్నారు.

### కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ శివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పెర్కొన్నారు.జిల్లాలో 528897 మదికి కంటి పరీక్షలు పూర్తి చేసినట్లు .తెలిపారు.రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడుత కంటి వెలుటు కార్యక్రమం జిల్లా దిగ్విజయంగా సాగుతుందని అన్నారు. కంటి వెలుగు కార్యాక్రమంలో కంటి సమస్యలు సరిష్కారం అవుతూన్నాయని అన్నారు. పురుషుల కన్నా, మహిళలు అధిక సంఖ్యలో కంటి పరీక్షలు చేసుకోవడాన్ని కలెక్టర్ అభినం


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శరత్

దించారు.48771 మందికి రీడింగ్ గ్లాసులు,39784 మందికి ప్రిస్క్రైబ్డ్ ఆద్దాలు అవరమని గురించినట్లు తెలిపారు.440341 మదికి ఏలాంటి కంటి సమస్యలు లేనట్లు గురించామని అన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 239 గ్రామపంచాయతీలలో,87 మున్సిపల్ వార్డులలో కంటి పరీక్షలు పూర్తిఅయినట్లు ప్రకటనలో కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ తెలిపారు.



మర్కుక్‌లో డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్‌తో బిఆర్ఎస్ నేతలు

## శాసనమండలి డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన మర్కుక్ బిఆర్ఎస్ నేతలు

**మర్కుక్, మార్చి 11 (ప్రభాతవార్త):**
శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్‌ముదిరాజ్‌ను శనివారం మర్కుక్‌లో బిఆర్ఎస్ నేతలు కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని, ఇతర రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఆయనను కలిసిన వారిలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మం గమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ భాస్కర్, సర్పంచ్‌లు నర్సింలు, అరుణనర్సింలు, మంజులనర్సింలు, నాచారం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్, తుమ్మ కనకయ్యముదిరాజ్, మల్లేశ్‌ముదిరాజ్, సాయిని మహేష్, అజయ్‌రెడ్డి, పిట్ల సత్యనారాయణ, రాజు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

**శివ్వంపేట, మార్చి11 ప్రభాతవార్త:** శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన న్యాయవాది వజ్జ హనుమంతు, పల్లవిల వివాహం మేడ్చల్ శివారులోని శుభ్ వేదిక కన్వెన్షన్ సెంటర్‌లో అత్యంత వైభవంగా జరిగింది. వధూవరులైన వజ్జ హనుమంతు, పల్లవిలను ఈ శుభ కార్యక్రమం వివాహానికి హాజరైన పలువురు ప్రముఖులు వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. వివాహ వేడుకలకు హాజరైన వారిలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, కేహెచ్‌ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి కీర్తన హనుమంతరావు, డాక్టరేట్ అవార్డు గ్రహీత రొండ మల్లారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, శివ్వంపేట సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి పద్మ వెంకటేష్, సీనియర్ జర్నలిస్టు ఇసుగారి మల్లేష్, నాయకులు కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య, ముద్దగల్ల రాజు, కమలయ్యగారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్రంలో గుర్తింపు లేదు

**హరివర్ధన్‌రెడ్డి, రొండ మల్లారెడ్డి**



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న హరివర్ధన్‌రెడ్డి, డాక్టర్ రొండ మల్లారెడ్డి

**శివ్వంపేట, మార్చి11 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులు తీవ్ర నిర్లక్ష్యానికి గురై వారికి గుర్తింపు లేకుండా పోతుందని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, డాక్టర్ అవార్డు గ్రహీత, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేత రొండ మల్లారెడ్డిలు శనివారం మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. నేడు జరిగే ఉద్యమకారుల ఫోరం గోడ పత్రికను హరివర్ధన్‌రెడ్డి, రొండ మల్లారెడ్డి తదితరులు కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని సుందయ్య భవన్‌లో సదస్సు జరుగుతుందని వారు గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని, ఉద్యమకారులందరినీ కడుపులో పెట్టుకొని చూసుకుంటామని వారు భరోసా కల్పించారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీ మేనీ ఫెస్టోలో పొందుపరిచే విధంగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల సురేందర్‌రెడ్డి, డాక్టర్ కొత్వాల్ దయానంద్, సందీప్ కుమార్, సంతోష్‌రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

### శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన నేతలు

**గజ్వేల్, మార్చి 11 (ప్రభాతవార్త):** శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌ను గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్కంటి కనకయ్య, గుంటుకు రాజు, పడిగె రాజు తదితరులు కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మర్కుక్ మండలకేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పెద్దమ్మ పెద్దరాజుల కళ్యాణ మహోత్సవానికి బండ ప్రకాష్ హాజరుకావడం జరిగిందని వారు తెలిపారు.

## మతిస్థిమితం లేకుండా మాట్లాడితే సహించం

**-బండి సంజయ్‌ని బిజెపి నుండి బహిష్కరించాలి**

**ఎమ్మెల్సీ యాదవరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు**

**గజ్వేల్, మార్చి 11 (ప్రభాతవార్త):**
ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం ఎమ్మెల్సీ యాదవరెడ్డి ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే ప్రజలు బుద్ది చెబుతారని, ధర్మం కోసం బిజెపి పార్టీ ఉందంటూ పిట్ట కథలు చెప్తున్న బండి సంజయ్‌ని బిజెపి నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్ స్థాయి కూడా కాని బండి సంజయ్‌ని బిజెపి పార్టీ అధ్యక్షునిగా నియమించి మూర్ఖపు మాటలు మాట్లాడిస్తూ పచ్చగా ఉన్న తెలంగాణ మీద కక్షగట్టి మత విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుకోవడం నీచమైన సంస్కృతి అన్నారు. కెసిఆర్ ఎవరికీ భయపడరని, తప్పు చేసి బిజెపి పార్టీ నాయకులు దర్జాగా తిరుగుతుంటే ఏ తప్పు చేయని బిఆర్ఎస్ పార్టీకి ఎందుకు భయం ఉంటుందన్నారు. మతిస్థిమితం సరిగ్గాలేని వ్యక్తిని తీసుకువచ్చి ఎప్పుడు ఏమి మాట్లాడుతాడో తెలియని పగటి వేషగాని చేత తప్పుడు ఉపన్యాసాలు చేయడం ఆపాలన్నారు. లేనియెడల ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. వైస్ చైర్మన్ జకియొద్దీన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు రమేష్‌గౌడ్, తలకొక్కుల దుర్గాప్రసాద్, పంబాల శివకుమార్, భూపాల్‌రెడ్డి, రేగొండ, డ్రైవర్ శ్రీనివాస్, డైరెక్టర్లు భీమ ప్ప, మధుసూదన్‌రెడ్డి, ప్రవీణ్, వెంకటేష్, సాయికుమార్, నిజామొ ద్దీన్, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కరుణాకర్‌రెడ్డి

## బండి సంజయ్ కవితపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి**

**మర్కుక్, మార్చి 11 (ప్రభాతవార్త):**
బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కల్వకుంట్ల కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం నుండి సంజయ్‌కి చీత్కారం తప్పదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన కల్వకుంట్ల కవితపై కుట్రపూరితంగా నమోదుచేయబడిన ఈడీ కేసు విషయంలో అనవసర ప్రేలాపనలు మానుకోవాలని సూచించారు. శనివారం మర్కుక్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నటువంటి బిఆర్ఎస్ పార్టీని ఈడీ, సిబిఐ సంస్థలచే వేధిస్తున్న సంగతి ప్రజలు అందరూ గమనిస్తున్నారని, అదేవిధంగా ప్రాంతీయ పార్టీలలో అలజడులు సృష్టించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న బిజెపి అధినాయకత్వం ఎటువంటి ఆధారాలు లేకున్నా కేసులు నమోదు చేస్తూ కోర్టుల్లో విఫలమవుతున్నారని ఆరోపించారు. ఈడీ మరియు సిబిఐ సంస్థలు రేపటి రోజున ప్రజా క్షేత్రంలో వాటియొక్క ప్రాభల్యం తగ్గక తప్పదు, గత ఆరేడు సంవత్సరాలుగా మీ ప్రాభల్యంతో ఏ నాయకుల మీద అయితే కేసులు వేశారో ఆ నాయకులు మీ పార్టీలో చేరిన తర్వాత కేసులు విచారణ నీరుగార్చిన సంగతి వాస్తవం కాదా, కేంద్ర ప్రభుత్వ విధానాలు వ్యతిరేకిస్తే వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు ఆరోపించారు. కల్వకుంట్ల కవిత ఒక మహిళా శక్తిగా మహిళా బిల్లు కోసం ఉద్యమిస్తుంటే ఆమెను, బిఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టాలనే లక్ష్యంతో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అనవసర రాద్దాంతం చేస్తూ రాజకీయ లబ్ధి కోసం కుట్రలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సాయిని మహేష్, మొర్సు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## శివ్వంపేటలో మాజీ సర్పంచి వర్ధంతి



ప్రసాద్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న శివకుమార్‌గౌడ్, రమణాగౌడ్

**శివ్వంపేట, మార్చి11 ప్రభాతవార్త:** నియోజకర్గ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా పేరు సంపాదించుకున్న స్వర్గీయ శివ్వంపేట మాజీ సర్పంచి, మాజీ ఎంపీటీసీ సభ్యులు జిన్నారం పెద్దగౌని ప్రసాద్‌గౌడ్ 19వ వర్ధంతి వేడుకలు గూడురు గ్రామంలో వారి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, అభిమానులు ఘనంగా జరుపుకొని ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ ప్రసాద్ అన్నయ్య అయిన హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, సర్పంచి స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ప్రసాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పాఠశాల ప్రత్యేకాధికారిణి మంజుల అధ్యక్షతన విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ ప్రసాద్ భౌతికంగా దూరమైన ఆయన పేర్లపై ట్రస్టులు ఏర్పాటు చేసి ప్రజా సేవ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని శివకుమార్‌గౌడ్ గుర్తు చేశారు. ప్రసాద్ ఆశయాల కోసమైనా నిరంతరం బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యకుమార్‌గౌడ్, కొత్తపేట వెంకటేష్‌గౌడ్, బ్యాగరి నర్సయ్య, భీమనపల్లి మురళి, బోయిని నాగేష్, కె. అర్జున్, కె. సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేటిఆర్‌కు హుస్నాబాద్ అభివృద్ధి నీరాజనాలు



ఎల్లమ్మ చెరువు కట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్

**హుస్నాబాద్, మార్చి11, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలోని హుస్నాబాద్ నియోజకవర్గకేంద్రంలోని అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి కెసిఆర్ తనయునికి నీరజనాలు పలుకుతూ స్వాగతం చెప్పేందుకు సిద్దమైంది. ఈ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ పట్టణంలోని అభివృద్ధిపనులను శనివారం రోజున కూలంకషంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని డబల్ బెడ్‌రూం ఇండ్లతో పాటు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని టిటిసి సెంటర్ కార్యక్రమాల అనంతరం డిపో గ్రౌండ్‌లో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ స్థలాన్ని స్థానిక ఎసిపి వాసాల సతీష్,సీఐ ఎర్రల కిరణ్, ఎస్ఐలు తోట మహేష్,గడ్డం నరేందర్‌రెడ్డిలతో కలసి పరిశీలించారు. అనంతరం ఎల్లమ్మ చెరువు కట్టను సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన మంత్రి కేటీఆర్ హుస్నాబాద్ పట్టణంలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి కేటీఆర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు 2.25లక్షలతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, ఎలమ్మ చెరువు సుందరీకరణ పనులకు3.50కోట్లు,రెండు కోట్లతో దోబీ గాట్ పనులు,1కోటి 20లరూపాయలతో మున్సిపల్ శాపింగ్ షాంప్లేక్స్‌లను,రెండు కోట్ల కోట్లరూబైయాబైలతో నిర్మించే ఎసిపి కార్యాలయం,కోటి రూపాయలతో నిర్మించే ఇండోర్ స్టేడియం, 10లక్షలతో నిర్మించే బస్తీ దావాఖానాలతో పాటు 16.50కోట్లతో నిర్మించిన 268 డబల్ బెడ్‌రూంలను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మంత్రి కేటీఆర్ రాకతో హుస్నాబాద్ మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్‌కు వస్తున్న మంత్రి కేటీఆర్ భారీ బహిరంగ సభను నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజితవెంకన్న,వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్,మాజీ మార్కెట్ చైర్మెన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి,కౌన్సిలర్లు కొంకటి నళినిరవి,బోజు రమాదేవి రవిం దర్, గోవింద రవి,బొజ్జ హరీష్,వాల సుప్రజ నవీన్‌రావు,ఎంపిపిలు మాలోతు లక్ష్మీభీలునాయక్, జడ్పిటిసి భూక్యమంగ శ్రీనివాస్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వంగ వెంకటరామిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు అన్వర్,అక్కన్నపేట మండల అధ్యక్షుడు సాంబరాజుతో పాటు బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షుడు కామిరెడ్డి క్రాంతి,నాయకులు గందె చిరంజీవి,భూక్య రమేష్‌నాయక్,అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ సత్యం గౌడ్

## ఎంపీపీపై అనర్హత వేటును ఎత్తేయాలి

**చిన్నశంకరంపేట, మార్చి 11, ప్రభాతవార్త:**
నర్సాపూర్ ఎంపీపీ జ్యోతీ సురేష్ నాయక్‌పై వేసిన అనర్హత వేటును వెంటనే ఎత్తివేయాలని మండల వైస్ ఎంపీపీ సత్యం గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, అధికారులు కుమ్మక్కై కాంగ్రెస్ నాయకులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నర్సాపూర్ మండల ఎంపీపీగా మూడు సంవత్సరాల పదవి కాలం గిచిన తరువాత ఇలా ఒక గిరిజన మహిళను పదవి నుంచి తీసేసి అగ్రవర్ణాల వారికి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇతర పార్టీల నాయకులకు స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుంటే, అధికారులు మాత్రం అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన గిరిజన మహిళ అయిన ఎంపీపీ జ్యోతిపై వేసిన అనర్హత వేటును వెంటే ఎత్తివేయాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ తరుపున పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ మాయమాటలకు తెలంగాణ ప్రజలు నమ్మరు

**-మాజీ డిప్యూటీ సిఎం దామోదర్ రాజనర్సింహా**



మాట్లాడుతున్న మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహా

**పుల్కల్, మార్చి 11, ప్రభాతవార్త:** ఎన్నికలు వచ్చే సమయంలో పథకాలు తెచ్చి ప్రజలను మోసం చేయడం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుక అలవాటుగా మారిందని, తెలంగాణ ప్రజలు ఈ మారు మోసపోయే అవకాశాలు లేవని ఉమ్మడి రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా పేర్కన్నారు. శనివారం మండలంలోని మంతూర్ గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దామోదర్ రాజనర్సింహా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చే శాసన సభ ఎన్నికల్లె బిఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పడం తథ్యమన్నారు. స్థానిక శాసన సభ్యుడికి శాసన సభలో ఏం మాట్లాడాలో కనీస అవగాహన లేదని విచారం వ్యక్తం చేశారు. రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల పంట రుణాలను మాఫీచేస్తానని చేసిన హామి ఏమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిండంతో అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని మండిపడ్డారు. వచ్చే శాసన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే రైతులకు ఏక కాలంలో 2లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేయడంతో పాటు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్, నాయకులు రామచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, సత్తార్‌పటేల్, నర్సింలు, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు ఇమ్రాన్, సుధాకర్, నాగేష్, మాణిక్యం తదితరులు

## మోడీ .. ఈడీలకు బెదిరేది లేదు..!

**-మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసిన బండి సంజయ్**

**- దిష్టిబొమ్మను దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు**



బండి సంజయ్‌పై ఫిర్యాదు చేస్తున్న బిఆర్ఎస్‌నాయకులు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**
దేశం కోసం ధర్మం కోసం అని మాట్లాడే బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ నిజస్వరూపం ఏమిటో మహిళా ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలతో అర్థమౌతుందని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు అన్నారు. శనివారం రోజున సిద్దిపేటలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనందరం రాజనర్సు మాట్లాడుతూ మహిళను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. చట్టాన్ని గౌరవించి ఈడీ ముందుకు హాజరైన కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బండి సంజయ్ బిజెపి నాయకులు మాను కోవాలన్నారు. ఎమెల్సీ కవిత ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే విదంగా మాట్లాడిన బండి సంజ య్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. మరొక్కసారి బండి మహిళలను అవమాన పరిచే విధంగా మాట్లాడితే రాష్ట్రం నుండి తరిమి తరిమి కొడతామని హెచ్చరించారు. అనంతరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో బండి సంజయ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

**తోగూటలో...**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యా ఖ్యలను వెనక్కి తీసుకుని సంజయ్ వెంటనే క్షమాపన చెప్పాలని డిమాండ్ చేస్తూ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి డిమాండ్ చేశారు. బాధ్యతయుతమైన ఎంపి స్థానంలో ఉన్న బండి సంజయ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. బండి సంజ య్‌ని మహిళా లోకం సహించబోదని హెచ్చరించారు.

**దుబ్బాకలో...**

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అనుచిన వ్యాఖ్యలు చేయడం సరికాదని బిఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం రోజున ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్సి కవిత మహిళ అని చూడకుండా రాష్ట్ర అధ్యక్షులు,ఎంపి హోదాలో ఉండి అను చిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.

**హుస్నాబాద్‌లో..**

**హుస్నాబాద్, మార్చి11, ప్రభాతవార్త**
బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు,కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ ఇటీవల ఎమ్మెల్సీ కవి తపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం రోజున బిఆర్ఎస్ నాయకులు రాస్తారోఖో నిర్వహించి ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిల్లీలో దీక్ష చేసి డిమాండ్ చేసిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కవితను కించపరిచే విధంగా బండి సంజయ్ చేసి వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్ ,కౌన్సిలర్లు,మాజీ మార్కెట్ చైర్మెన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, అక్కన్నపేట జడ్పిటిసి మంగ ,ఎంపిపి లక్ష్మితో పాటు బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షుడు కామిరెడ్డి క్రాంతి, నాయకులు గందె చిరంజీవి,భూక్య రమేష్‌నాయక్, అరుణ్‌కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



పెద్దమ్మతల్లికి పూజలు చేస్తున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండప్రకాష్

## పెద్దమ్మతల్లి పండుగకు హాజరైన బండ ప్రకాష్

**చేర్యాల, మార్చి 11, ప్రభాతవార్త**
చేర్యాల మండల కేంద్రం శివారు గడితోటలో ముదిరాజ్‌లు జరుపుకుంటున్న పెద్దమ్మతల్లి పండుగకు ముఖ్యతిథిగా శాసన మండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అంతకు ముందు ముదిరాజ్‌లు ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్‌ముదిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి, వీరన్నపేట గ్రామ సర్పంచ్ కొండపాక బిక్షపతి ముదిరాజ్, ముదిరాజ్‌లు యాట యాట యాదగిరి, చింతల రవి, యాట నాగయ్య, పుల్లన్నగారి బిక్షపతి, చింతల పర్శరాములు, పుల్లన్నగారి రాజు, యాట బిక్షపతి, చింతల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న దాసరి కళావతి

**చేర్యాల, మార్చి 11, ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిఘటించేందుకు సిఐటియూ, అఖిల భారత రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహార్యాలీని జయప్రదం చేయాలని సిఐటియూ, రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దాసరి కళావతి, రాళ్ళబండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రోజున స్థానిక వాసవి గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ నేడు కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు బీజేపి కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల మీద అనేక భారాలు మోపుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలపై ప్రజా చైతన్యం కోసం గ్రామ గ్రామాన పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నక్కల యాదవరెడ్డి, కొంగరి వెంకటో, బండకింది అరుణ్, రాళ్ళబండి నాగరాజు, రాళ్ళబండి భాస్కర్, రేపాక కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం, బోయిని మల్లేశం, మోకు దేవేందర్, స్వర్గం శ్రీకాంత్, ఆముదాల నర్సిరెడ్డి, గంధ్ర రవీందర్, దర్శనం రమేష్, పొనుగోటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎంపిపి



రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎంపిపి కరుణాకర్

**చేర్యాల, మార్చి 11, ప్రభాతవార్త**
చేర్యాల మండలం నాగపురి గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని చేర్యాల ఎంపిపి ఉల్లంపల్లి కరుణాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్లపోచమ్మ దేవస్థానం చైర్మన్ డబ్బా సత్యనారాయణ, బిఆర్ఎస్ బీసి సెల్ మండల ఉపాధ్యక్షుడు జిడాల నవీన్, నాగపురి గ్రామ క్రీడా కమిటి అధ్యక్షుడు శనిగారం కరణ్, నాయకులు శ్రీకాంత్, ప్రతాప్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వలేకనే పదవి నుండి తొలగించారు

**మాజీ ఎమ్మెల్సీ రాయులు నాయక్**

**నర్సాపూర్, మార్చి 11.ప్రభాతవార్త:** గిరిజన మహిళా ఎంపిపి పదవిలో ఉండటాన్ని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పదవినుండి తొలిగింప జేశారని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులులగౌడ్ లు ధ్వజమెత్తారు. శనివారం నర్సాపూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో అనర్హత వేటుపడిన ఎంపిపి జ్యోతి సురేశ్ నాయక్ తో సాటు కుటంభ సభ్యులు రిలే నిరహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షలో ఉన్న ఎంపిపి జ్యోతి సురేవ్‌నాయక్ కు సంఘీబావంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీ రాయులునాయక్,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులులగౌడ్ తో పాటు తదితర కాంగ్రెస్ నాయకులు సంఘీబావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి తో పాటు ఇతర నాయకులు అధికారులతో కుమ్మక్కై రాజ్యాంగ బద్దంగా ఎన్నికలో ఎన్నికైన ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్ పుట్టిన తేది చెల్లదని వయసు చిన్నదిగా ఉందని ఎంపిపి పదవికి అర్హత లేదని సస్పెండ్ చేయడం సిగ్గు చెటని అన్నారు. మూడ సంవత్సరాలు పదవి కాలం గడిచిన తర్వాత ఈవిదంగా పదవి నుండి తొలిగించడం అధికార పార్టీ నాయకులకు చెల్లదని వారు మండిపడ్డారు. ఎస్టీ కోటాలో ఉన్న పదవిని అగ్రవర్ణ కులాలకు పదవిని కట్టబెట్టడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఇతర పార్టీల నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతన్నారని అన్నారు. అధికారులు అదికార పార్టీ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తు ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్ పదవి నుండి తొలించడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. తండాలోని గిరిజనుల ఓట్లతో గెలుపొంది ఈవిదంగా గిరిజన ఆడబిడ్డను పదవి నుండి తొలిగించడం అన్యాయమన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని, సునీతారెడ్డి లను గిరిజన తండాల ప్రజలు ఏవిదంగ గెలిపిస్తారో చూస్తామన్నారు. గిరిజనులకు అన్యాయం చేస్తున్న నాయకులను మట్టి కరిపిస్తామని వారు హెచ్చరించారు. ఇప్పటి కైనా గిరిజన మహిళా అయిన జ్యోతిపై వేసిన అనర్హత వేటును ఎత్తి వేయాలని లేనిపక్షంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి బిఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ది చెబుతారని వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సినీయర్ నాయకులు హత్నూర మండల నాయకులు హకీమ్, కిష్టయ్య, శ్రీనివాస్‌గుప్త, నాయకులు రాధాకిస్నాగౌడ్, రశీద్, అజ్మత్ ,రవినాయక్, నిరమార దీక్ష లో పాల్గొనన ఎంపిపి జ్యోతి సురేశ్నఆయక్ కుటుంబ సభ్యులు పిల్లలు, గిరిజన మహిళలు తదితదర నాయకుల పాల్గొన్నారు.

## బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**-ములుగు ఎంపిపి లావణ్య**

**ములుగు, మార్చి 11 (ప్రభాతవార్త):** ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ములుగు ఎంపిపి లావణ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు వచ్చాయని దానిని వక్రీకరించి మహిళ అని చూడకుండా అరెస్టు చేయకుండా ముద్దు పెట్టాలా అనడం సరైనది కాదని వెంటనే కవితకు క్షమాపణ చెప్పాలన్నారు. లేనియెడల తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కనిపించినా మహిళలే గట్టి దేహశుద్ధి చేసి బుద్ధి చెబుతారని అన్నారు. ఇప్పటికైనా ఆడ కూతురు గురించి మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని హెచ్చరించారు.

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**కొండపాక, మార్చి 11, ప్రభాతవార్త**

కొండపాక గ్రామానికి చెందిన జాలిగామ పోచవ్వ అనారోగ్యంతో శనివారం మృతి చెందగా తెలంగాణ గ్రేటర్ హైదరాబాద్ జాగృతి అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్ మృతురాలి కుటుంబ సభ్యులకు స్థానిక నాయకులచే రూ॥ 5 వేలను ఆర్థిక సహాయంగా అందించారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం

**-ఎంపీపీ రవీందర్‌గౌడ్**



పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, మార్చి11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నూతన ఉత్తేజంతో జిన్నారం మండలంలో గ్రామ గ్రామాన నూతన గ్రామ కమిటీలు వేయడంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు వడ్డె కృష్ణ ఆధ్వర్యంలో టీపీసీసీ కార్యదర్శి సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిన్నారం ఎంపీపీ రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగు రమేష్, సోలక్‌పల్లి సర్పంచి శ్రీకాంత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సమక్షంలో కొడకంచి గ్రామ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కొడకంచి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా మద్దికుంట నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ యువజన అధ్యక్షులుగా కిష్టగారి హరి శంకర్‌ను ఎన్నుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు వడ్డె కృష్ణ, ఎంపీపీ రవీందర్‌గౌడ్‌లు మాట్లాడుతూ జిన్నారం మండలంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన ఉత్తేజంతో నూతన కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఏ గ్రామంలోకి వెళ్లినా స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉన్నారని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో తెలంగాణలో పటాన్‌చెరు నియోజకవర్గంలో కాటా శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌గౌడ్, టీపీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగు రమేష్, సోలక్‌పల్లి సర్పంచి శ్రీకాంత్‌రెడ్డి, మండల పార్టీ జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో పోటీ పడండి

**-ప్రగల్భాలకే పరిమితమైన ప్రతిపక్షాలు**

**-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, మార్చి11 ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపాలిటీని అభివృద్ధికి చిరునామాగా మారుస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. 22 కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో మున్సిపల్ పరిధిలోని చేపట్టనున్న మున్సిపల్ కార్యాలయం, ఫంక్షన్ హాల్, సబ్ స్టేషన్, అంతర్గత మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు శనివారం శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లెపల్లి లలితా సోమిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రకటించిన 25 కోట్ల రూపాయలతో పాటు మరో 25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అభివృద్ది పనులకకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రతి కాలనీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో నిర్మాణాత్మక పాత్ర పోషించాల్సిన ప్రతిపక్షాల కేవలం ప్రగల్భాలకే పరిమితం అయ్యాయని దుయ్యబట్టారు. గత ఎనిమిది సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రతి అంశంలోనూ రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. రాష్ట్ర రాజధానికి అత్యంత సమీపంలో ఉన్న తెల్లాపూర్ మున్సిపల్ పరిధలో ఐటీ పార్కు కోసం ఉస్మాన్‌నగర్‌లో 400 ఎకరాలు ప్రభుత్వం సిద్ధం చేసిందని తెలిపారు. ఇప్పటికే మిషన్ భగీరథ రిజర్వాయర్ కోసం స్థలం కేటాయించడంతో పాటు రిజర్వాయర్ నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు 3 కోట్ల 20 లక్షల రూపాయలతో నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. దేశంలో మతతత్వ రాజకీయాలకు పాల్పడుతున్న బీజేపీని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. దేశ రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితి కీలక పాత్ర పోషించనుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి నిరోధకులుగా మారిన ప్రతిపక్షాలకు ప్రజలు గట్టి గుణాపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రాములుగౌడ్, మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### అక్షయపాత్రతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలు

ఎల్జీఎలక్ట్రానిక్స్ ఇండియా అక్షయపాత్ర ఫౌండేషన్‌లోని మహిళా సిబ్బందితో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్మరించుకుంది. ఉత్సవాల్లో భాగంగా కేక్ కటింగ్ వేడుకను ఏర్పాటు చేసి సెల్ఫీ కటౌట్ స్టాండీతో సరదాగా ఫొటోగ్రఫీ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా రీజనల్ బిజినెస్ హెడ్ కే.శశికిరణ్ రావ్ మా ట్లాడుతూ ఎల్జీ సమానత్వాన్ని స్వీకరించి అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని నిశ్చయించుకుందమన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ పట్టణ కార్యదర్శి వనోద

## ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి : సిపిఐ

**సదాశివపేట, మార్చి 11, ప్రభాతవార్త:** మహిళా ప్రజాప్రతినిధిపై లైంగిక వేధింపులకు పాల్పడిన స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు ఆకుల రాజయ్యపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పి వినోద డిమాండ్ చేశారు. శనివారం వినోద మాట్లాడుతూ గతంలో సైతం ఎమ్మెల్యేపై అనేక వేదింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చినాయని, పోలీసాణాలో ఫిర్యాదులు సైతం అందాయని, అయినా అధికార పక్షం ఎమ్మెల్యే అయినందునే ప్రభుత్వం చర్యలు తీసుకోలేదా అని ప్రశ్నించారు. ప్రతిపక్షాలపై ఆరోపణలు గుప్పించే ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రులు కేటిఆర్, హరీష్‌రావులు టిఆర్ఎస్ ఎమ్మెల్యేపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇటీవలే ఓ మహిళా సర్పంచ్‌ను ఎమ్మెల్యే రాజయ్య తనతో మాట్లాడేందుకు ఒంటరిగా రావాలని, తన కోరిక తీర్చాలని ఫోన్‌లో పేర్కొన్న మాటలు నిజం కాదా అని ప్రశ్నించారు. ఓ బాధ్యత గల హోదాలో ఉండి మహిళలను వేదించడం సరికాదని, ఎమ్మెల్యే రాజయ్యపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వినోద డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముంగి మరియమ్మ, ముంగి రమేష్, గౌసోద్దిన్, బిపాషా తదితరులు పాల్గొన్నారు.

## సదాశిపేటలో మహిళా దినోత్సవం



మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

**సదాశివపేట, మార్చి 11, ప్రభాతవార్త:** పట్టణంలోని 12వ వార్డులో పులిమామిడి రాజన్న మమత ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తోందన్నారు. ప్రతి మహిళ కిరణ్‌బేడిని, సావిత్రిబాయి పేలేను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య లక్ష్మి పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం షురు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించేందుకు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో తన వంతుగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ, మగ్గం వర్క్‌లపై శిక్షణా తరగతులు నిర్వహించినట్లు గుర్తు చేశారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కౌన్సిలర్ ఆకుల శివకుమార్**

**సదాశివపేట, మార్చి 11, ప్రభాతవార్త:** పట్టణంలోని 20వ వార్డులో ఈ నెల 13వ తారీఖు నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ ఆకుల శివకుమార్ సూచించారు. కౌన్సిలర్ శివకుమార్ శనివారం మాట్లాడుతూ పేదల కండ్లు క్షేమంగా ఉండాలని తమ వాడ వద్దకే వచ్చి అన్ని రకాల కండ్ల పరీక్షలు, శస్త్రచికిత్సలు చేస్తూ ఉచితంగా కంటి అద్దాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావులకే దక్కుతుందన్నారు. వార్డులో నిర్వహించే శిబిరాన్ని కండ సమస్యలతో సతమతమవుతున్న వారు విధిగా పరీక్షలు చేయించుకుని శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని శివకుమార్ సూచించారు.

## ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి

**తహసీల్దార్‌కు మండల రైతుల వేడుకోలు**



మంజీరా తీరంలో డంప్ చేసిన ఇసుక దృశ్యం

**పాపన్నపేట, మార్చి 11, ప్రభాతవార్త:** మంజీరా పరివాహన ప్రాంతాలైన మండలంలోని కొడుపాక, గాజులగూడెం, చిట్రియల్, ఎంకేపల్లి, గ్రామాల శివారు నుంచి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మంజీరా నుంచి అక్రమంగా ఇసుకను తరలించుకుపోతుండటంతో నదిలో నీటి మట్టం అడుగంటడంతో భూగర్భ జలాలు పాతాళానికి పోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. భూగర్భ జాలాలు అడుగంటడంతో పంట పొలాలకు సాగు నీరు అందించలేక పంటల దిగుబడి తగ్గుతోందని విచారం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు అక్రమార్కుల ఆటలు కట్టించకపోతే రాబోయే ఎండా కాలంలో పంటలకు సాగు నీరు అందించే అవకాశాలు ఉండవని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. తహసీల్దార్ వెంటనే స్పందించి అక్రమ ఇసుకు రవాణాను అడ్డుకోవాలని, తమను ఆదుకోవాలని రైతులు వినతి చేస్తున్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దహనం

**నర్సాపూర్, మార్చి 11 .ప్రభాతవార్త:.**

ఎమ్మెల్సీ కవిత పై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తు శనివారం నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆద్వర్యంలో బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ ఓ మహిళా అని చూడకుండా బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వాఖ్యలు మాట్లాడినందులకు వెంటనే ఆయన కవిత కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వాఖ్యలు చేయడం బిజెపి పార్టీకి తగదని రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీకి మహిళలే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పేర్కొన్నారు ఇటువంటి సంఘటనలు పునావృతం అయితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, ఇంచార్జీ ఎంపిపి వెంకటనర్సింగరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వకుమార్ ,పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, ఎంపిటిసీ సంధ్యారాణి, సర్పంచ్ లు వెంకటలక్ష్మి సామ్యానాయక్, నర్సింగ్‌నాయక్, వెంకటేశ్‌గౌడ్, శంకర్‌నాయక్, నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం



నూతన అధ్యక్షులు రమేష్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

## కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా రమేష్

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 11,ప్రభాతవార్త:**

గీత కార్మికుల హక్కుల కొరకు కల్లుగీత పారిశ్రామిక సహకారం సంఘం రాజీలేని పోరాటం చేస్తోందని సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ అన్నారు. శనివారం సంగారెడ్డిలో జరిగిన సమావేశలో మునిపల్లి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికను నిర్వహించారు. నూతన అధ్యక్షునిగా రమేష్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్బంగా ఆశన్నగౌడ్ మాట్లాడుతూ వృత్తిరక్షణ కోసం, కార్మికుల ఉపాది కొరకు సంఘం బాద్యులు కృషి చేయాలని అన్నారు. సమావేశంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్నగౌడ్, కమీటి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, హరీష్‌గౌడ్,.ఐ గౌడ్ జిల్లా ప్రధాన కార్యాధర్శి కుమార్‌గౌడ్, నాయకులు నరసింహగౌడ్, సతీష్‌గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## విస్తృతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

**సంగారెడ్డి బ్యూరో మార్చి 11,ప్రభాతవార్త:**

ఉపాధ్యాయుల సమస్యలను భలంగా వినిపించే నాయకునిగా, ఉపాధ్యా ఎమ్మెల్సీ అభ్యర్తి పాపన్నగారి మానిక్‌రెడ్డి గెలిపించుకుందామని టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వైజ్ఞాన మంజరి అన్నారు. ఎన్నికల ప్రచారం శనివారం చివరి రోజున అమే సంగారెడ్డి, కంది మండలాలలోని ఆయ పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా అమే మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగా, ఉపాధ్యాయులకు ప్రతినెల మొదటి రోజే జీతాలు అందేజేయాలని, సిపిఎస్ విధా నాన్ని రద్దుచేసి, అందరికి పాతపెన్షన్ విధానాన్ని ఆమలు చేయాలని, నిలిచి పోయిన పదోన్నతులు, బదిలీలు ప్రక్రీయను రీ షెడ్యూల్ చేసి వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యాక్రమంలో జిల్లా కోషాదికారి శ్రీనివాస్‌రావు, కార్యాధర్శులు కృష్ణంరాజు, సింహచలం బీమేరావు తదిరులు పాల్గోన్నారు.

## జాతర బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి



పత్రికను ఆవిష్కరిస్తున్న అలయ కమిటీ పాలకవర్గం

**హత్నూర మార్చి 11,ప్రభాతవార్త:**

జిల్లాలో ప్రసిద్ది చెందిన హత్నూర మండలం శేర్‌ఖాన్‌పల్లి గ్రామం పరిధిలోని పలుగుమీది పోచమ్మ దేవాస్థానం జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 16 నుండి ప్రారంభం కానున్నాయని ఆలయ కమీటి చైర్మేన్ సుదర్శన్‌గౌడ్ తెలిపారు. శనివారం ఆయన అలయ వైస్‌చైర్మేన్ మధుసూధన్‌రెడ్డి, సభ్యులతో కలిసి బ్రహ్మోత్సవాల పత్రికను అలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలు ఈనెల16 నుండి 20వ తేది వరకు సాగుతాయని అన్నారు. ఉత్సవాలకు స్థానిక శాసన సభ్యులు సి.హెచ్.మదన్‌రెడ్డి, రాష్ట్రమహిళా కమీషన్ చైర్మేన్ వి.సునితాలక్ష్మారెడ్డి, రాష్ట్ర లెబర్ వెల్ఫర్ బోర్డు చైర్మేన్ వి.దెవేందర్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు పాల్గోంటారిని అన్నారు. పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో చైర్మేన్. ఎన్. సుదర్శన్‌గౌడ్, వైస్ చైర్మేన్ మధుసుధాన్‌రెడ్డి, ధర్మకర్తలు తలారి నర్సింలు, పోచయ్య, కె.సునితా, సురేష్, ఎక్స్ ఆఫిషియో ఎం.శ్రీకాంత్ అలయ సిబ్బంది రాజు, రాములు తదితరులు పాల్గోన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం రాజీలేని పోరాటం

**ఎంఆర్‌పిఎస్ రాష్ట్రకార్యదర్శి అనిల్‌కుమార్**



కొన్యాల యాత్రలో పాల్గొన్న నాయకులు, స్థానికులు

**హత్నూర మార్చి 11,ప్రభాతవార్త:**

ఎస్సీ వర్గీకరణ కొసం రాజీలేని పోరాటం చేస్తామని ఎంఆర్‌పిఎస్ రాష్ట్రకార్యదర్శి డి.అనిల్‌కుమార్ అన్నారు. జహిరాబాద్‌లో చేపట్టిన మాదిగల సంగ్రామ యాత్ర 12దరోజు శినివారం హత్నూర మండలం కొన్యాల గ్రామానికి చేరుకుంది. ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ మైసగల్ల బుచ్చేంద్ర ఆధర్యంలో గ్రామంలో జరిగి సమా వేశంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాదర్శి బైరపోగు శివకుమార్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యాదర్శి డి.అనిల్ కుమార్‌లు హజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మాదిగలకు బిజెపి ప్రధానశ్రతువు అని అన్నారు. 28 సంవత్సరాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపి అధికారంలోకి వచ్చాక పార్లమెంట్‌లో బిల్లు పెట్టడాన్ని విస్మరించడం దుర్మార్గమైన చర్యగా వారు అబివర్ణించారు. కార్యక్రమంలో నాయకులు ఆరకుల రమేష్, ప్రశాంత్, గందగల్ల వీరయ్య, ఆదాము, సాగర్, రాజు స్తానికులు పాల్గోన్నారు.

## జల హనుమాన్ ఆలయంలో పూజలు, అన్నదానం

**నర్సాపూర్, మార్చి 11, ప్రభాతవార్త:**

నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ, రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్య జలాంజనేయస్వామికి జలాబిషేకం, పంచామృ తాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదానంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ, రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, బిక్షపతిగౌడ్, మాణయ్య, మోహన్, సుధాకర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీజలాంజనేయస్వామి పూజల్లో పాల్గొన్న భక్తులు



లింగారెడ్డిపల్లిలో పుస్తెమెట్టెలను అందజేస్తున్న దృశ్యం

## పుస్తెమెట్టెలు అందజేత

**రాయపోల్, మార్చి 11 ప్రభాతవార్త**

రాయపోల్ మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామానికి నిరుపేద కుటుంబం స్వామిసుజాతల కుమార్తె శ్వేత వివాహానికి పుస్తెమట్టెలను అందజేశారు. దౌల్తాబాద్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బండారు దేవేందర్, బీఅర్ఎస్ నాయకులు రజిన్‌కాంత్ లు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిల అదేశాల మేరకు, బీఅర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప దయాకర్ సహాకారంతో పుస్తెమట్టెలను అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గుప్తా, నాయకులు కిష్టయ్య, షాదుల్లా, రాజు, నందు, కరుణాకర్‌రెడ్డి, యాదగిరి, నర్సింలు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కళ్యాణలక్ష్మి

**-డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి**



కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి

**ములుగు, మార్చి 11 (ప్రభాతవార్త):**

పేద బడుగు బలహీన వర్గాల కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర వ్యాప్తంగా గడప గడపకు అందుతున్నాయని డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రమైన ములుగుకు చెందిన 11 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను డిసిసిబి చైర్మన్ అంజిరెడ్డి శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రవీణ్, వార్డు సభ్యులు నగేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు, లబ్ధిదారులు అనురాధ, కనకలక్ష్మి, స్వప్న, జనత్‌బేగం, భవాని, సౌజన్య, హేమలత, నరేందర్‌రెడ్డి, యాదయ్య, ముత్యాలు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన శ్రీనివాస్‌గౌడ్



కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న కాట శ్రీనివాస్‌గౌడ్

**పటాన్‌చెరు, మార్చి11 ప్రభాతవార్త:**

పటాన్‌చెరు మండలం క్యాసారం గ్రామంలో ఎస్‌సీఆర్‌పీఎస్ యూత్ వారు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ టౌర్నమెంట్‌ను శనివారం ముఖ్య అతిథిగా హాజరైన పటాన్‌చెరు నియోజకర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పెంటయ్య, మాజీ సర్పంచి శివానందం, గ్రామ అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, మాజీ గ్రామ అధ్యక్షులు స్వామిగౌడ్, వార్డు సభ్యులు సుభాష్‌రెడ్డి, వెంకట్, అమీర్, నాయకులు మహేష్ యాదవ్, ఎన్. సత్యనారాయణ, కుమార్, హమీద్, నర్సింలు, దినేష్, వెంకట్, రాజు, నవీన్, ఎల్లయ్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**పటాన్‌చెరు, మార్చి11 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన లకుడారం గ్రామ శివారులోని పంజాబీ దాబా వద్ద చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం జహీరాబాద్ పట్టణానికి చెందిన మహమ్మద్ జాకీర్ (44) ఆటో డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తుంటాడు. శుక్రవారం సాయంత్రం తన ఆటోలో ప్రయాణికులను తీసుకొని హైదరాబాద్ వెళ్లి తిరిగి జహీరాబాద్‌కు బయలుదేరగా సుమారు రాత్రి 1.30 గంటల సమయంలో ఆటో లకుడారం గ్రామ శివారులోని పంజాబీ దాబా వద్దకు రాగానే వెనుకవైపు నుండి వస్తున్న లారీ ఢీకొట్టడంతో జాకీర్ తలకు, ఇతర చోట్ల తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు మహమ్మద్ రిజ్వాన్ ఫిర్యాదు మేరు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్‌రావు తెలిపారు.

### ఎంపిపి జ్యోతి పై అనర్హత వేటుపై ఎవ్వరి ప్రమేయం లేదు

**బిఆర్ఎస్ పార్టీ నాయకుల వెల్లడి**

**నర్సాపూర్, మార్చి 11.ప్రభాతవార్త:** నర్సాపూర్ ఎంపిపి పదవిలో ఉన్న జ్యోతి సురేష్‌నాయక్ పై అనర్హత వేటు వేయడంలో బిఆర్ఎస్ నాయకుల ఎవ్వరి ప్రమేయం లేదని నర్సాపూర్ జడ్పిటీసి బాబ్యానాయక్ అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోచిప్పల్‌తుర్తి ఎంపిటీసీ సంధ్యారాణితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, ఇంచార్జీ ఎంపిపి వెంకటనర్సింగరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్ తో పాటు నాయకులు పాల్గొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ ఎంపిపి జ్యోతి సురేష్‌నాయక్ తప్పుడు పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలు సృష్టించి ఎన్నికల్లో పోటీ చేసి అహ్మద్‌నగర్ ఎంపిటీసీ గా గెలుపొంది నర్సాపూర్ ఎంపిపి గా పదవీ చేపట్టారని తెలిపారు. ఎంపిపి పదవిలో ఉన్న జ్యోతి తప్పుడు పుట్టిన ధృవీకరణ పత్రాలు సృష్టించిందని చిప్పల్‌తుర్తి ఎంపిటీసి సంధ్యారాణి పై అధికారులకు పిర్యాధు చేశారని తెలిపారు. ఈ పిర్యాధుకు స్పందించిన జిల్లా అధికారులు విచారణ చేపట్టారన్నారు. ఈ విచారణలో జ్యోతి పుట్టిన తేదీ ధృవీకరణ పత్రాలు తప్పుడు పత్రాలని తేలడంతో ఎంపిపి జ్యోతి పై అనర్హత వేటు పడిందన్నారు. ఇందులో ఎమ్మెల్యే మదన్‌రెడ్డిది, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ సర్పనన సునీతారెడ్డి, ఇతర బిఆర్ఎస్ నాయకుల ఎవ్వరి ప్రమేయం లేదని పేర్కొన్నారు. పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వకుమార్ ,పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, ఎంపిటీసీ సంధ్యారాణి, సర్పంచ్‌లు వెంకటలక్ష్మి సామ్యానాయక్, నర్సింగ్‌నాయక్, వెంకటేశ్‌గౌడ్, శంకర్‌నాయక్, నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.